


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper



ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శుక్రవారం 10- జనవరి- 2025








POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU
MEDIA HOUSE
Complete Cinema Package

BEST PRICE



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
DIGITAL SCREENING ASSISTANCE

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER
ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM




www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శుక్రవారం 10- జనవరి- 2025

## రజనీకాంత్ బయోపిక్ తీస్తా!



శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ నటించిన గేమ్ చేంజర్ నేడు విడుదలైంది. ఇంట ర్వ్యూలో శంకర్ విమర్శలను సవాలుగా తీసుకుని మరింత మెరుగ్గా పనిచేయాలని అభిప్రాయ పడ్డారు. భవిష్యత్తులో బయోపిక్ తీయాల్సి వస్తే రజనీకాంత్ జీవితం ఆధారంగా తీస్తానని తెలిపారు, ఎందుకంటే ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. గేమ్ చేంజర్ తర్వాత భారతీయుడు-3 పనులు ప్రారంభిస్తానని వెల్లడించారు.

## విక్టరీ వెంకటేష్ లాంచ్ చేసిన 'బూమరాంగ్' టెర్రిఫిక్ ఫస్ట్ లుక్




ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఆండ్రూ బాబు, అను ఇమ్మాన్యుయేల్, శివ కందుకూరి ప్రధాన పాత్రలతో బూమరాంగ్ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. విక్టరీ వెంకటేష్ టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఆవిష్కరించారు, ఇది కర్మ ఇతివృత్తంపై నిర్మితమైన థ్రిల్లర్. లండన్‌లో చిత్రీకరించిన ఈ సినిమా ఉత్కంఠభరితమైన అనుభూతిని అందించనుంది. అనుప్ రూబెన్స్ సంగీతం అందించగా, కోటగిరి వెంకటేశ్వర రావు ఎడిటింగ్ చేశారు. బిగ్ మూవీ మేకర్స్, మైత్రి ఆర్ట్స్ నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేయనుంది.

## మహేష్‌బాబు విడుదల చేసిన సుకృతి వేణి 'గాంధీ తాత చెట్టు'ట్రైలర్!



సుకుమార్ కుమార్తె సుకృతి వేణి ప్రధాన పాత్రలో నటించిన గాంధీ తాత చెట్టు జనవరి 24న విడుదలవుతోంది. పద్మావతి మల్లాది దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్త నిర్మాణంలో రూపొందింది. సినిమా పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అవార్డులు గెలుచుకుంది, సుకృతి ఉత్తమ బాల నటిగా గుర్తింపు పొందింది. ట్రైలర్‌ను మహేష్ బాబు విడుదల చేసి టీమ్‌ను అభినందించారు. కథాంశం గాంధీ సిద్ధాంతాలను అనుసరించి, ఓ చిన్న అమ్మాయి తన ఊరిని ఎలా రక్షించిందన్నదిగా ఉంటుందని తెలుస్తుంది.

## నటుడిగా డైలాగ్ కింగ్ సాయి కుమార్ 50 ఏళ్ల ప్రస్థానం.. ఎన్నో అవార్డులు, ఎన్నెన్నో రివార్డులు



సాయి కుమార్ నాలుగు సింహాల డైలాగ్‌తో గుర్తుండిపోయే ప్రముఖ నటుడు. 1975లో దేవుడు చేసిన పెళ్లిలో బాలనటుడిగా తన సినీ ప్రస్థానాన్ని ప్రారంభించి, సౌత్ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేశారు. పోలీస్ స్టోరీ, కర్తవ్యం, అంతఃపురం వంటి సినిమాలతో భారీ హిట్‌లు అందుకున్నారు. నంది అవార్డులు, ఫిల్మ్‌ఫేర్‌లతో పాటు బుల్లితెరపై కూడా సక్సెస్ సాధించారు. 50 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సాయి కుమార్, ఇప్పటికీ బిజీగా ఉంటూ ప్రేక్షకులను అలరిస్తు న్నారు.

## సుప్రీంకోర్టులో సినీనటుడు మోహన్‌బాబుకు ఊరట



సినీనటుడు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. జర్నలిస్టుపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్ తెలంగాణ హైకోర్టు తిరస్కరించింది. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన మోహన్‌బాబుకు, తక్షణ కఠిన చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేసు తదుపరి విచారణకు నిలిపివేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయనకు ఉపశమనం లభించింది.

## 'బ్రహ్మ ఆనందం' నుంచి లిరికల్ సాంగ్ రిలీజ్



స్వధర్మ్ ఎంటర్టైన్‌మెంట్ బ్యానర్ నుంచి వస్తోన్న నాలుగో సినిమా బ్రహ్మ ఆనందంలో బ్రహ్మానందం, రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించారు. డెబ్యూ డైరెక్టర్ ఆర్.వి.ఎస్. నిఖిల్ దర్శకత్వం వహించిన ఈ యూనిక్ ఎంటర్టైనర్ రాహుల్ యాదవ్ నక్కా నిర్మించారు. శాండిల్య పిసాపాటి సంగీతం అందించిన "ఆనందమాయే" లిరికల్ సాంగ్‌లో ప్రేమ, వ్యతిరేక భావాలను సున్నితంగా చిత్రీకరించారు. వెన్నెల కిషోర్, సంపత్, రాజీవ్ కనకాల కీలక పాత్రల్లో నటించగా, సినిమాకు వినోదాత్మక హాస్యంతో ప్రేక్షకులను మెప్పించేలా ప్లాన్ చేశారు. ఈ సినిమా ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధంగా ఉంది.

## డింపుల్ హయాతి నేటి ఫ్యాషన్ ఐకాన్

